## పత్రికా ప్రకటన - 1

# గిరిజన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా, ఉన్నతాధికారులుగా రాణించాలి

**- కమిషనర్ హరినారాయణన్**

- ♦ ప్రపంచం ఎంతో విశాలమైనది - అవగాహన పెంపొందించుకోవాలి
- ♦ ఉత్తమ పౌరులుగా, ఉన్నతాధికారులుగా రాణించాలి
- ♦ విద్యకు సమస్యలు అవరోధం కాదు
- ♦ మరుగుదొడ్ల నిర్మాణంతో ఓడిఎఫ్‌కు స్వస్తి చెప్పండి
- ♦ ముందడుగు కార్యక్రమం ఎంతో ఉత్తమమైనది

**విశాఖపట్నం, నవంబరు 26:** విశాఖపట్నం జిల్లాలోని గిరిజన విద్యార్థులు ఉత్తమ పౌరులుగా, ఉన్నతాధికారులుగా భవిష్యత్తులో రాణించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. జివిఎంసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ముందడుగు కార్యక్రమం ద్వారా కెన్ ఫౌండేషన్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మూడు రోజుల విహార యాత్రలో భాగంగా జివిఎంసి కమిషనర్‌ను కలిశారు. ఈ సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో రూపొందించిన లఘుచిత్రాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రపంచం ఎంతో విశాలమైనదని, ప్రతి అంశంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యనభ్యసించడానికి ఎటువంటి సమస్యలు అడ్డు కావని విద్య ద్వారానే ఉత్తమ పౌరులుగా, ఉన్నతాధికారులుగా రాణించాలని అభిలషించారు. జిల్లాలోని చింతపల్లి, జి.కె.వీధి, జి.మాడుగుల మండలాలకు చెందిన డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్, సి.హెచ్.ఎస్. పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు కెన్ ఫౌండేషన్ ప్రతినిధులతోపాటు అదనపు ఎస్.పి.(ఆపరేషన్స్) అట్టాడ బాబూజీ, ఆయా మండలాలకు చెందిన సిఐలు, ఎస్సైలు, జివిఎంసి కమిషనర్‌ను కలిశారు. విద్యార్థులకు రిఫ్రెష్‌మెంట్స్ అందజేశారు.

విద్యార్థులు వారి గ్రామాలకు వెళ్లినప్పుడు తల్లిదండ్రులకు మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించి, నిర్మించుకొనేవిధంగా చైతన్యవంతం చేయడం ద్వారా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా రూపొందించడానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను నిర్వహించడానికి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎడిసి (జెన్) జి.వి.వి.ఎస్. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**- పౌర సంబంధాల అధికారి**

## పత్రికా ప్రకటన - 2

# నగదు రహిత చెల్లింపులకోసం ఇ-పోస్ మెషిన్లు

**- కేంద్ర పట్టణాభివృద్ధి, సమాచార ప్రసార శాఖల మంత్రి ఎం.వెంకయ్యనాయుడు**

- ఐడిబిఐ బ్యాంక్ బ్రాంచిలలో ఇ-పోస్ మెషిన్లు ఏర్పాటు
- జివిఎంసి ఆస్తి పన్ను, నీటి పన్నులను జమ చేయవచ్చు
- అన్ని మున్సిపాలిటీలు, కార్యాలయాలు అనుసరించాలి
- నల్లధనం నిర్మూలనపై ధర్మయుద్ధం
- ప్రజలందరూ సంయమనంతో సహకరించాలి

**విశాఖపట్నం, నవంబరు 26:** ప్రజలు నగదు రహిత చెల్లింపులకోసం జివిఎంసి ప్రధాన కార్యాలయం సౌకర్యం కేంద్రంలో ఐడిబిఐ సహకారంతో ఇ- పోస్ మెషిన్లను కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి, సమాచార ప్రసాద శాఖామాత్యులు ఎం.వెంకయ్యనాయుడు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐడిబిఐ సహకారంతో 9 కేంద్రాలలో ఇ-పోస్ మెషిన్లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. జివిఎంసికి చెందిన ఆస్తి పన్ను, నీటిపన్ను తదితరాలను నగదుతో పని లేకుండా ఎలక్ట్రానిక్ విధానంలో చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ఇదే పద్ధతిని అన్ని మున్సిపాలిటీలు, కార్యాలయాలు అనుసరించాలని కోరారు. ప్రధాని మోడి నల్లధనం నిర్మూలన పై ధర్మయుద్ధం ప్రకటించినందున ప్రజలందరు సంయమనంతో సహకరించాలని పేర్కొన్నారు.

ఇ-పోస్ మెషిన్ను ప్రారంభించి కస్టమర్లకు రసీదు అందజేశారు. అనంతరం నగదు రహిత చెల్లింపుల అవగాహనపై కరపత్రాన్ని ఆవిష్కరించారు.

కార్యక్రమంలో కమిషనర్ హరినారాయణన్, ఎడిసిలు జి.వి.వి.ఎస్.మూర్తి, ఎస్.ఎస్.వర్మ, ఎన్. మోహనరావు, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీనివాసన్, ఐడిబిఐ బ్యాంకు అధికారులు, యుసిడి అధికారులు పాల్గొన్నారు.

**- పౌర సంబంధాల అధికారి**

---

## పత్రికా ప్రకటన - 3

# స్మశానవాటికలో మరిన్ని సదుపాయాలు కల్పించండి

**- కమిషనర్ హరినారాయణన్**

**విశాఖపట్నం, నవంబరు 26:** చావులమదుం స్మశానవాటికలో మరిన్ని సదుపాయాలు కల్పించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం స్మశాన వాటికను సందర్శించి పలు సూచనలు చేశారు. అవసరమైన చోట మరమ్మతులు నిర్వహించాలని, వెల్లవేయాలని పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తుల బంధువులకు ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. మొక్కలను పెంచడంతోబాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. పర్యటనలో నాలుగవ జోనల్ కమిషనర్ రవికుమార్, ఎఎంఒహెచ్ డా॥ మురళిమోహన్, ఇఇ వేణుగోపాల్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

**- పౌర సంబంధాల అధికారి**